# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం | 16 | అక్టోబర్ | 2023 | పేజీలు: 9






## నంద్యానాయక్ పింప్లిల త్యాగం మరువలేనిదిః మంత్రి



**సూర్యాపేట అక్టోబర్ 15 మనం ప్రతినిధిః** సూర్యాపేట మండల పరిధిలోని హనుమతండా ఆవాసం జగ్రామ్ తండా నివాసిత దంపతులు ధరవాత్ నంద్యానాయక్ పింప్లి దంపతుల త్యాగం మరువలేనిదని, ప్రభుత్వ అందించే విద్య కోసం తమ పిల్లలను తమ భుజాలపై ఎత్తుకుని కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి చదువుకు ప్రాముఖ్యతను ఇచ్చిన వారి త్యాగం మరువలేనిదని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిగరేణి కాలరీస్ డిప్యూటి జనరల్ మేనేజర్ పంతులా నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కర్ణాకర్‌ల తల్లిదండ్రుల నంద్యా నాయక్, పింప్లి దంపతుల విగ్రహవిష్కరణ కార్యక్రమంలో పాల్గోని మాట్లాడుతూ..... ఊరికి దూరంగా అనాగరికంగా ఉండే ఆ రోజుల్లోనే తమ సంతానికి విద్యను అందించాలని వారు చేసిన కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనకు పేద వర్గాలలో ఉన్న విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు వెనుకాడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సీతారం నాయక్, కమీషనర్ ఆఫ్ ఇన్‌కం ట్యాక్స్ లావుడ్య జీవన్‌లాల్, సింగరేణి డైరెక్టర్ బలరాం నాయక్, సోషల్ వెల్ఫేర్ అడిషనల్ సెక్రటరీ హనుమంతు, జడ్పీటిసిలు జీడి బిక్షం, సంజీవ్ నాయక్, తదితరులు పాల్గోన్నారు.

## ముద్రలోన్ పేరిట చిరు వ్యాపారికి
# రూ.2 లక్షలకు టోకరా..!

- లోన్ ప్రక్రియకు చేపట్టిన ఆధారాలతో పోలీసులకు బాధితుని ఫిర్యాదు..!
- ఏయ్ స్టుపిడ్ నేను చెప్పేది వినూ ఇది చీటింగ్ కిందకు రాదు అప్పు కిందకు వస్తది..!
- న్యాయం కోసం వెళ్లిన బాధితుని పట్ల ఓ డివిజన్ స్థాయి పోలీస్ అధికారి దురుసు ప్రవర్తన..!




**మిర్యాలగూడ అక్టోబర్ 15 (మనం న్యూస్)** : ఏ స్టేషన్ లో ఏం జరుగుతుంది.బాధితులు స్టేషన్ల లో ఇచ్చిన ఫిర్యాదులు ఏమిటి న్యాయం జరుగుతుందా లేక పైరవీ కారులకు పొలిటికల్ ప్రెషర్స్ వల్ల కేసులు పక్కదారి పడుతున్నాయ అనే అంశంపై సమీక్షలు జరుగుతున్న క్షేత్రస్థాయిలో బాధితులకు సరైన న్యాయం దక్కడం లేదన్న అరోపణలు వినిపిస్తున్నాయి. ముద్ర లోన్ పేరిట మోసం చేసిన వ్యక్తికి చెందిన పైరవీ కారులు చెప్పిందే వేదమన్నట్లుగా మిర్యాలగూడ పోలీసులు వ్యవహరిస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా వెలుగు చూసిన సంఘటనను పరిశీలిస్తే స్పష్టమవుతుంది. మిర్యాలగూడ పట్టణ కేంద్రానికి చెందిన ఓ చిరు బియ్యం వ్యాపారికి గత కొన్ని నెలల క్రితం స్థానిక బంగారుగడ్డలో నివాసం ఉండే ఓ వ్యక్తి పరిచయం అయ్యాడు. ఈ క్రమంలో తనకు బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ తెలుసని నీకు రూ. 10 లక్షల ముద్రలోన్ ఇప్పిస్తానని సదరు బంగారు గడ్డ వాసి తనను నమ్మించి నా నుంచి రూ. 2.04 లక్షలను దశల వారీగా ఫోన్ పే చేయించుకున్నట్లు బాదితుడు తెలిపాడు. అనంతరం లోన్ ప్రక్రియ అప్డేట్ ఇవ్వకపోవడంతో మోసపోయానని గుర్తించిన సదరు బాధితుడు ఆధారాలతో సహా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సుమారు నాలుగు నెలల క్రితం ఆశ్రయించాడు. ఫిర్యాదును తీసుకున్న పోలీసులు ముద్ర లోన్ విషయమై బంగారుగడ్డ వ్యక్తికి ఫోన్ చేసింద్రు. సదరు వ్యక్తి నేను కౌన్సిలర్ వెంట ఉన్నానని, రేపు వస్తా ఎల్లుండి కలుద్దామని కాలయాపన చేస్తూ వచ్చాడు. న్యాయం దక్కదని భావించిన బాధిత చిరు బియ్యం వ్యాపారి ఇటీవల డీఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేశాడు. అయితే మొదట విషయం విన్న సదరు డీఎస్పీ నేను కేసు నమోదు విషయం సీఐకి చెప్తాను, స్టేషన్ వద్దకు రావాలని బాదితునికి సూచించాడు. డీఎస్పీ చెప్పినట్లుగా స్టేషన్ కు వెళ్లిన బాధితుడు అక్కడ ఎస్ఐ, సీఐని **మిగతా 2లో...**

## ఫంక్షనల్ పర్టికల్స్ నిర్వహణలో పోలీస్ పనితీరు బేష్‌ః ఎస్పీ





**సూర్యాపేట అక్టోబర్ 15 మనం ప్రతినిధిః** సూర్యాపేట జిల్లా ఎస్పీగా రెండు సంవత్సరాల కాలం జిల్లా ప్రజలకు పోలీస్ సేవలు, ఫంక్షనల్ పర్టికల్స్ నిర్వాహణలో పోలీస్ సిబ్బంది పనితీరు బేష్ అని నూతన ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో ఇటివల బదిలీ అయిన ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ విడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలోనే సూర్యాపేట జిల్లా సిబ్బంది పనితీరు పోలీస్ పర్టికల్స్ బట్టి చూస్తే అర్థమవుతుందని పేర్కోన్నారు. దీనికి ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌తో పాటు అధికారులు, సిబ్బంది విధినిర్వాహణ పట్ల చిత్త శుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. అనంతరం బదిలీ అయిన ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌కు ఘనంగా సన్మానం నిర్వహించి విడ్కోలు పలికారు.

**పేట జిల్లాతో అనుబంధం మరిచిపోలేనిదిః ఎస్పీ రాజేంద్ర ప్రసాద్**

సూర్యాపేట జిల్లా ప్రజలతో అనుబంధం మరిచిపోలేనిదని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో జిల్లా ప్రజలతో పాటు పోలీస్ సిబ్బందితో అవినభావ సంబంధ ం ఏర్పడిందని, ఇది జీవితకాలం గుర్తుంచుకునే మంచి అనుభవమని తెలిపారు. సిబ్బంది అందరు ఉత్సహంగా బాధ్యతతో పని చేశారని, వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుతున్నానని, జిల్లాలో అనేక క్లిష్టపరిస్థితులను పోలీస్ శాఖ అధిగమిoచిందని, పర్యవేక్షణ లోపం లేకుండా విధులను నిర్వహించడం చాలా సంతృప్తిని ఇచ్చిందని, ముఖ్యంగా దురాజ్‌పల్లి, మేళ్లచెర్వు జాతరులు, విఐపిల బందోబస్తు, ఆర్మీర్యాలీ, పోలీస్ ఉద్యోగులకు ఉచిత శిక్షణ, పక్షనల్ వర్టకల్స్ నిర్వహణ అనుభవాలను **మిగతా 2లో...**

## కష్టపడితే అధికారంలోకి వస్తాం

- బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి
- కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు వారి కుటుంబం కోసమే పని చేస్తాయి:ఐటి ఎలక్ట్రానిక్స్ మరియు స్కిల్ డెవలప్మెంట్ శాఖ కేంద్ర సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్.



**2లో**

## భారీగా నగదు పట్టివేత

- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నేపద్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లగించే వారి పై నల్లగొండ జిల్లా పోలీసుల పకడ్బందీ చర్యలు
- అంతర్-రాష్ట్ర సమీకృత చెక్ పోస్ట్ వాడపల్లి వద్ద పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ 3.04 కోట్ల నగదు,(18 లక్షల) విలువ గల ఒక కియా కార్

**2లో**

## అడుగడుగునా తనిఖీలు..
# క్షణ క్షణం అప్రమత్తం

- వాడపల్లిలో రూ.3.04 కోట్లు, (18 లక్షల) విలువ గల ఒక కియా కార్ సీజ్
- సరిహద్దుల్లో పక్కగా ఎలక్షన్ డ్యూటీ
- నల్లగొండ జిల్లా పోలీసు టీమ్ కృషి భేష్
- అక్రమార్కులు తస్మాస్ జాగ్రత్త
- జిల్లా ఎస్పీ అపూర్వ రావు



**నల్గొండ -అక్టోబర్ 15 (మనం ప్రతినిధి )** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అంతర్-రాష్ట్ర చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి అడుగడుగునా తనిఖీలు.. క్షణక్షణం అప్రమత్తం గా ఉంటూ ఓటర్లను ప్రభావితం చేసే నగదు,మద్యం,మరియు మాదకద్రవ్యాలు అక్రమ రవాణాను అరికట్టడానికి తేదీ 06-10-2023 నుండి నల్లగొండ జిల్లా నందు మూడు అంతర్-రాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి 24/7 ముమ్మర తనిఖీలు చేయడం జరిగిందని జిల్లా యస్.పి కె.అపూర్వ రావు తెలిపారు. దీనిలో బాగంగా ఈ రోజు ఉదయం 5.30 గంటలకు మాడుగులపల్లి టోల్ గేట్ వద్ద యస్.ఐ మరియు సిబ్బంది **మిగతా 2లో...**

# భారీగా నగదు పట్టివేత

## అడుగడుగునా తనిఖీలు.. క్షణ క్షణం అప్రమత్తం

(మొదటి పేజి తరువాయి)

వాహన తనిఖీలు చేస్తుండగా ఒక తెలుపు రంగు వాహనం ఆపకుండా వెళ్ళగా ఇదే విషయాన్ని మాడుగులపల్లి పోలీసులు రాత్రిపూట విధులు నిర్వహిస్తున్న మిర్యాలగూడ డియస్పీ అప్రమత్తం చేశారు. మిర్యాలగూడ డియస్పి గారు 2 టౌన్ ఇన్స్పెక్టర్ నరసింహ రావుని అప్రమత్తం చేయగా వారు ఈదులుగూడ సిగ్నల్ వద్ద ఆపడానికి ప్రయత్నిచగా సదరు వెహికిల్ ఆపకుండా వెళ్ళగా వాడపల్లిలోని అంతర్రాష్ట్ర మరియు ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టును మళ్లీ అప్రమత్తం చేశారు. అక్కడ ఎస్ఐలు రవికుమార్, క్రాంతికుమార్ బృందాలు బారికేడ్‌లు వేసి వాహనాన్ని ఆపి తనికి చేయగా అందులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండగా వారిని విచారించి వాహనాన్ని తనికి చేయగా వాహనంలో ని సీట్ క్రింది బాగంలో రహస్య గదులు తయారు చేసుకొని అందులో 3.04 కోట్ల అక్రమంగా డబ్బు దాచినట్లు గుర్తిచడం జరిగింది.

అనుమానితుల వివరాలు:

1) విపుల్ కుమార్ భాయ్, వయస్సు 46 సంవత్సరాలు, Occ: డ్రైవర్, R/o ముషీరాబాద్, n/o. అమ్మదాబాద్, గుజరాత్.

2) అమర్‌సిన్హ్ జాలా, వయస్సు 52 సంవత్సరాలు, Occ: డ్రైవర్, R/o మహేసేన, గుజరాత్.

పై నిందితులపై ర్యాష్ డ్రైవింగ్ మరియు హైవేపై ప్రయాణీకుడికి ప్రమాదం కలిగించడం మరియు తనిఖీ చేసే పోలీసు అధికారికి విధేయత చూపకపోవడం మరియు వాహనం యొక్క రూపం మార్చి ప్రత్యేకమైన చాంబర్ యేర్పాటు చేసినందుకు (U/s. 336 IPC; MVAct యొక్క 179, 52/177 మరియు 102 CrPC) కేసు నమోదు చేయబడింది.

ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డియస్పీ యై.వెంకట గిరి గారి ఆద్వర్యంలో ఇన్‌స్పెక్టర్లు నరసింహారావు, సత్యనారాయణ, యస్.ఐ లు రవికుమార్, క్రాంతికుమార్ మరియు సిబ్బందిని జిల్లా యస్పీ అభినందించారు.

**శాంతి యుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించు కోవాలి జిల్లా యస్పీ**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపద్యంలో జిల్లా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛ గా వియోగించుకొనుటకు ఓటర్లు ఎలాంటి ప్రలోబాలకు గురి చేయకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నాము. దీనిలో బాగంగా ఇప్పటి వరకు 2800 మందిని బైండవర్ చేయడం జరిగింది.ఏవరైనా ఎన్నికల కోడ్ ఉల్లగించి శాంతి బద్రతలకు విఘాతం కల్పిస్తే డైయల్ 100 గాని సంబందిత పోలీసు అదికారులకు తెలియ పరచగలరు.ఎన్నికల కోడ్ నేపద్యంలో జిల్లా పోలీసు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 7.39 కోట్ల నగదు, 40 లక్షల విలువగల మద్యం, 1.71 కోట్ల విలువ గల గంజాయి,80 లక్షల విలువ గల గోల్డ్ పట్టుకోవడమైనది.



**దామరచర్ల సెప్టెంబర్ 14 (మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అంతర్-రాష్ట్ర చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి ఓటర్లను ప్రభావితం చేసే నగదు,మద్యం,మరియు మాదకద్రవ్యాలు అక్రమ రవాణాను అరికట్టడానికి తేదీ 06-10-2023 నుండి నల్లగొండ జిల్లా నందు మూడు అంతర్-రాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేయడం జరుగుతుంది. దీనిలో బాగంగా ఈ రోజు ఉదయం 5.30 గంటలకు మాడుగులపల్లి టోల్ గేట్ వద్ద యస్.ఐ గారు మరియు సిబ్బంది వాహన తనిఖీలు చేస్తుండగా ఒక తెలుపు రంగు వాహనం ఆపకుండా వెళ్ళగా ఇదే విషయాన్ని మాడుగులపల్లి పోలీసులు రాత్రిపూట విధులు నిర్వహిస్తున్న మిర్యాలగూడ డియస్పీ గారిని అప్రమత్తం చేశారు. మిర్యాలగూడ డియస్పి గారు 2 టౌన్ ఇన్స్పెక్టర్ నరసింహ రావుని అప్రమత్తం చేయగా వారు ఈదులుగూడ సిగ్నల్ వద్ద ఆపడానికి ప్రయత్నిచగా సదరు వెహికిల్ ఆపకుండా వెళ్ళగా వాడపల్లిలోని అంతర్రాష్ట్ర మరియు ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టును మళ్లీ అప్రమత్తం చేశారు. అక్కడ ఎస్ఐలు రవికుమార్, క్రాంతికుమార్ బృందాలు బారికేడ్‌లు వేసి వాహనాన్ని ఆపి తనికి చేయగా అందులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండగా వారిని విచారించి వాహనాన్ని తనికి చేయగా వాహనంలో ని సీట్ క్రింది బాగంలో రహస్య గదులు తయారు చేసుకొని అందులో 3.04 కోట్ల అక్రమంగా డబ్బు దాచినట్లు గుర్తిచడం జరిగింది.

అనుమానితుల వివరాలు:

1) విపుల్ కుమార్ భాయ్, వయస్సు 46 సంవత్సరాలు, %హెష%: డ్రైవర్, %=/శీ% ముషీరాబాద్, %అ/శీ%. అమ్మదాబాద్, గుజరాత్.

2) అమర్‌సిన్హ్ జాలా, వయస్సు 52 సంవత్సరాలు, %హెష%: డ్రైవర్, %=/శీ% మహేసేన, గుజరాత్.

పై నిందితులపై ర్యాష్ డ్రైవింగ్ మరియు హైవేపై ప్రయాణీకుడికి ప్రమాదం కలిగించడం మరియు తనిఖీ చేసే పోలీసు అధికారికి విధేయత చూపకపోవడం మరియు వాహనం యొక్క రూపం మార్చి ప్రత్యేకమైన చాంబర్ యేర్పాటు చేసినందుకు (%ఖ/o. 336 ఃూజబీ వీహూఆ్% యొక్క 179, 52/177 మరియు 102 %జత్రీూజ%) కేసు నమోదు చేయబడింది.

ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డియస్పీ యై.వెంకట గిరి గారి ఆద్వర్యంలో ఇన్‌స్పెక్టర్లు నరసింహారావు, సత్యనారాయణ, యస్.ఐ లు రవికుమార్, క్రాంతికుమార్ మరియు సిబ్బందిని జిల్లా యస్పీ గారు అభినందించారు.

లిశాంతి యుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించు కోవాలి జిల్లా యస్పీలి

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపద్యంలో జిల్లా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛ గా వియోగించుకొనుటకు ఓటర్లు ఎలాంటి ప్రలోబాలకు గురి చేయకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నాము. దీనిలో బాగంగా ఇప్పటి వరకు 2800 మందిని బైండవర్ చేయడం జరిగింది.ఏవరైనా ఎన్నికల కోడ్ ఉల్లగించి శాంతి బద్రతలకు విఘాతం కల్పిస్తే డైయల్ 100 గాని సంబందిత పోలీసు అదికారులకు తెలియ పరచగలరు.

ఎన్నికల కోడ్ నేపద్యంలో జిల్లా పోలీసు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 7.39 కోట్ల నగదు, 40 లక్షల విలువగల మద్యం, 1.71 కోట్ల విలువ గల గంజాయి,80 లక్షల విలువ గల గోల్డ్ పట్టుకోవడమైనది.

## ఫంక్షనల్ పర్టికల్స్ నిర్వహణలో పోలీస్ పనితీరు బేష్: ఎస్పీ

(మొదటి పేజి తరువాయి)

నెమరువేసుకున్నారు. అనంతరం రాజేంద్ర ప్రసాద్‌ను రథంపూ ఊరేగించి గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగభూషణం, రవి, ప్రకాశ్, సిఐలు రాజేశ్, మహేష్, నాగార్జున, రాజ శేఖర్, ఆశోక్, శివశంకర్, బ్రహ్మమురారి, రాము, లింగారెడ్డి, వీరరాఘవులు, నారాయణరాజు, రామచందర్‌గౌడ్, పలువురు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టపడితే అధికారంలోకి వస్తాం

**కోదాడ,అక్టోబర్ 15మనం న్యూస్:** కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు వారి కుటుంబం కోసమే పని చేస్తాయని బిజెపి ప్రభుత్వం దేశ అభివృద్ధి కోసం పనిచేస్తుందని ఐటి ఎలక్ట్రానిక్స్ మరియు స్కిల్ డెవలప్మెంట్ శాఖ కేంద్ర సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పెరిక కల్యాణ మండపంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్ర ఇన్చార్జిల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసి రానున్న 45 రోజులు పార్టీ కోసం కష్టపడితే తప్పక అధికారంలోకి వస్తామన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో నాడు పార్లమెంటులో బిజెపి క్రియాశీలక పాత్ర పోషించిందని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వంతొమ్మిది లక్షల కోట్లు ఇచ్చిందని రాష్ట్రంలో బిజెపి చేసిన అభివృద్ధి తప్ప బి ఆర్ ఎస్ పార్టీ చేసింది ఏమి లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొత్త పథకాల పేరుతో ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ పాలనలో విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిన భాజపా వైపు ప్రజలు చూస్తున్నారన్నారు.కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి మధుకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని.వెంకటేశ్వరరావు, జిల్లా ఇన్చార్జి విద్యాసాగర్ రెడ్డి, అసెంబ్లీ ప్రబారి సతీష్ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, రాష్ట్ర ఓబిసి మోర్చా బొలిశెట్టి కృష్ణయ్య, రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య నూనె సులోచన ,ఓవీ రాజు పద్మా రెడ్డి పట్టణ అధ్యక్షులు హనుమంతరావు పాల్గొన్నారు.

## ముద్రలోన్ పేరిట చిరు వ్యాపారికి రూ.2 లక్షలకు టోకరా..!

(మొదటి పేజి తరువాయి)

కలిశాడు. మళ్లీ పోలీసులు కాలయాపన చేయడంతో రెండవ పర్యాయం డీఎస్పీ ఆఫీస్ కు చేరుకున్న బాధితుడు మళ్లీ డీఎస్పీ ని కలిశాడు. నువు అప్పుగా ఇచ్చావు అప్పు కింద ఇస్తే కేసు ఎలా నమోదు చేస్తారని డీఎస్పీ బాధితుని తో అనడం మా ముందు డబ్బులు ఇచ్చావా కేసు ఎలా నమోదు చేస్తారని నెలకు రూ. 10 వేల లెక్కన ఇస్తాడని పోలీసులే రివర్స్ మాట్లాడటం పై బాధితుడు అవాక్కయ్యాడు. సార్ నేను అప్పుగా ఇవ్వలేదు ముద్ర లోన్ ఇప్పిస్తానని ఫ్లాంక్లిన్, షాప్ ఫోటో లు, ఇతర సంతకాలను తనతో చేయించిన వ్యక్తి ఫోన్ పే నెంబర్ కు ఫోన్ పే ద్వారా దశల వారీగా రూ. 2.04 లక్షలు చెల్లించానని బాధితుడు చెప్పాడు. ముద్ర లోన్ పై చేసిన చాటింగ్, కాల్ రికార్డులు ఉన్నాయని డీఎస్పీ కి వివరిస్తుండగానే సదరు డీఎస్పీ తనను స్టుపిడ్, ఇడియట్ అన్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. బియ్యం కొనుగోలు కు వచ్చి ముద్ర లోన్ పేరిట తనను నమ్మించి రూ. 2.04 లక్షలను తీసుకొని మోసం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని సుమారు నాలుగు నెలల నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తిరిగి తిరిగి చివరకు డీఎస్పీ వద్దకు వెళితే చట్ట పరమైన చర్యలు తీసుకోకుండా స్టాఫ్ తో పాటు డీఎస్పీ స్టుపిడ్ అని తిట్టారని బాధితుడు వాపోయాడు. ఉన్నతాధికారులు తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.

## సాగర్ లో జల సందడి చేసిన పర్యాటకులు



**నాగార్జునసాగర్ అక్టోబర్ 15 మనం న్యూస్:** అసలే దసరా సెలవులు, అందులో ఆదివారం కావడంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడపటానికి ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లో ఆదివారం పర్యాటకుల కోలాహలం నెలకొంది. దేశం నలుమూలల వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు సాగర్ అందాలను తిలకించడానికి అధిక సంఖ్యలో వచ్చా రు. తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో హిల్‌కాలనీ విజయవిహార్ అతిథి గృహం వెనక ఉన్న నూతన లాంచీ స్టేషన నుంచి జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు వెళ్లేందుకు పర్యాటకులు ఎంతో ఆసక్తిని కనబర్చారు. దసరా సెలవులు, అందులో ఆదివారం కావడంతో విద్యార్థులు,పర్యాటకులు భారీ సంఖ్యలో సాగర్ కు వచ్చి లాంచీలో నాగార్జునకొండకు వెళ్లి అక్కడి మ్యూజియంలోని విశేషాలు, బుద్ధుని అవశేషాలు, మాన్యుమెంట్స్ తదితర ప్రాంతాలను సందర్శించారు. అక్కడినుంచి సాయంత్రం వేళలో ఎత్తిపోతల, బుద్ధవనం తదితర ప్రాంతాలను సందర్శించారు. టూరిజం లాంచీ స్టేషన్ మేనేజర్ హరికృష్ణ మాట్లాడుతూ ఈరోజు పర్యాటకులు అధిక సంఖ్యలో రావడం వలన మొత్తం రెండు ట్రిప్పులను వేయడం జరిగిందని అన్నారు.

## వెలిమినేడు మండల సాధన సమితి కమిటి ఎంపిక

**చిట్యాల, అక్టోబర్ 15(మనం న్యూస్ ):** చిట్యాల మండలం వెలిమినేడు మండల సాధన సమితి నూతన కమిటి ఎంపిక ఆదివారం గ్రామంలో జరిగింది. గౌరవాధ్యక్షునిగా దేశబోయిన నర్సింహ్మ, అధ్యక్షునిగా పోలగోని శివప్రసాద్, ఉపాధ్యక్షులుగా అరూరి కళమ్మ, ప్రధాన కార్యదర్శిగా పబ్బు చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిగా కూనూరు గణేష్, గోలి సాయి కిరణ్ ఎన్నికయ్యారు. సభ్యులుగా పంది నరేష్, అంశల అనిల్, పోలగోని విజయ్ ప్రసాద్, గద్దం దత్తాత్రేయ, ఆడెపు మహేష్, వడ్డేపల్లి చింటు, చింతకింది మహేష్, మేడి నరేష్, వెల్ది భానుప్రకాశ్ రెడ్డి, అరూరి శ్రీశైలం ప్రజాపతి, నాతి నరేష్, కూరాకుల సుధీర్, ఉమ్మెంతుల శివ, అరూరి పవన్, భరత సింహారెడ్డి, గుర్రం శివ, కంచుకొమ్ముల దయాకర్, మహ్మద్ ఇక్బాల్, మేడగోని సురేష్, మెరుగుమల్ల నాని ఎంపికయ్యారు. భవిష్యత్ లో విడతల వారీగా మండల సాధన కోసం పోరాటాలు చేస్తామని కమిటి ప్రకటించింది. ఇప్పటికే సీపీఎం, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఈ పోరాటానికి మద్దతు ప్రకటించాయి.

## చిలుములకు కళారత్న జాతీయ పురస్కార

**ఈనెల 18న ఢిల్లీలో అవార్డును అందుకోనున్న చిలుముల బాల్ రెడ్డి**

**నల్గొండ -అక్టోబర్ 15 (మనం న్యూస్)** నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన కవి,రచయిత,ప్రభుత్వ ఉపాధ్యాయులు,పుడమి సాహితీ వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డిని కళారత్న జాతీయ పురస్కారం వరించింది.గ్లోబల్ క్రియేటివ్ ఆర్ట్స్ అకాడమి-అమెరికా,ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా,అంతర్జాతీయ శ్రీ శ్రీ కళా వేదిక,మహారాష్ట్ర తెలుగు అసోసియేషన్,తమిళనాడు తెలుగు అసోసియేషన్ ,పాండిచ్చేరి తెలుగు అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ తెలుగు అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో అక్టోబర్ 18 న ఢిల్లీ తెలుగు కళా దర్బార్ పేరునా నిర్వహించే సాహితీ సమ్మాన్ - ప్రతిభా పురస్కార్ - కళారత్న - జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో చిలుముల ను 10116 రూపాయలు నగదు,శాలువా, జ్ఞాపిక, ప్రశంస పత్రంతో ఘనంగా సన్మానించనున్నట్లు నిర్వాహకులు డా.అశోక్ కంటె,డా.గూటం స్వామి తెలియ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యస్.కె.రహమాన్ IRS ప్రధాన కమీషనర్,కస్టమ్స్ ,భారత ప్రభుత్వం,న్యూఢిల్లీ గారు మరియు దక్షిణ భారత సాహితీ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల కవులు, కళాకారులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు బాల్ రెడ్డికి అభినందనలు శు భాకాంక్షలు తెలియచేశారు.

# ఘనంగా మొదలైన గొల్లపల్లి ముత్యాలమ్మ తల్లి దేవాలయం మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

- ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి
- దైవ చింతనతో మానసిక ప్రశాంతత
- కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి
- నల్గొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి.



**చింతపల్లి అక్టోబర్ 15(మనం న్యూస్):** ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ దేవాలయంలో ముత్యాలమ్మ విగ్రహ పుణఃప్రతిష్ట సందర్భంగా గణపతి పూజ, ప్రతిష్ట యజ్ఞ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....రేపు జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు.దైవచింతలతో మానసిక ప్రశాంత లభిస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల రైతు బంధు అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, నాంపల్లి యం.పి.పి ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి, స్థానిక ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేష్, బిఆర్ఎస్ నాయకులు చింతకుంట్ల విజయ్,పూల యాదయ్య, దెంది వెంకట్ రెడ్డి, నక్కనమోని శ్రీను,దెంది రాజు,దెంది జంగారెడ్డి,బాదేపల్లి నిరంజన్, కేతావత్ జగన్ నాయక్,ఆలంపల్లి వెంకటయ్య,అనంతుల పెద్ద మల్లేష్,అనంతుల చిన్న మల్లేష్, అనంతుల పెద్ద జంగయ్య,అనంతుల నర్సింహ్మ,అనంతుల కాటం, వరికుప్పల శివ, గ్రామస్తులు దెంది చంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగి ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్య:ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్



**కోదాడ,అక్టోబర్ 15 మనం న్యూస్:**నిరుద్యోగి ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్య రాబోయే ఎన్నికలలో యువత నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని టీఎస్ యు ఓయు అధ్యక్షులు ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్ అన్నారు.శనివారం రాత్రి కోదాడ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీలకు అతీతంగా కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్,నూకల పద్మా రెడ్డి,బిఎస్పి నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్,సామాజిక కార్యకర్త కొల్లు వెంకటేశ్వరరావు,పోడుగు హుస్సేన్,ఐ టిడిపి కార్యదర్శి వివేకానందులు పాల్గొని ప్రవళికకు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆశల చితికి లీకుల నిప్పంటించి నిరుద్యోగులను పాడెలెక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ మూర?పు విధానం, టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యం వల్లనే నిరుద్యోగులకు ఉద్యోగాలు రాక మనస్తాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవళిక కుటుంబానికి పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.టీఎస్పీఎస్సీ బోర్డ్ నిర్వహించిన ఒక్క ఎగ్జామ్ కూడా పారదర్శకంగా జరగలేదని అన్నీ తప్పులతడకలుగానే జరిగాయని టీఎస్పీఎస్సీ బోర్డును వెంటనే ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు.కెసిఆర్ కు పార్టీ మీద నాయకుల మీద ఉన్న శ్రద్ధ నిరుద్యోగుల మీద లేదని రాబోవు ఎన్నికల్లో నిరుద్యోగులందరు ఓటు తో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో శ్రావణ్ కుమార్,హరీష్ యాదవ్,గోపాల స్వామి యాదవ్,శివాజీ నాయక్, ఆనంద్, బోస్,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం ఏర్పాటు



**చింతపల్లి అక్టోబర్ 14(మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలో కామినేని ఆసుపత్రి సౌజన్యంతో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు సొల్లేటి శంకరాచారి మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలందించినందుకు నిరంతర కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# ఆరోగ్యశ్రీ కాంగ్రెస్ ప్రభుత్వం



**మనం, నిడమనూరు:** ఇవాళ కాంగ్రెస్ ను ఏం తెచ్చారు ఏమి ఇచ్చారని అని ప్రశ్నిస్తున్నారని ఆరోగ్యశ్రీని తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ సీఎల్పీ కే జానారెడ్డి అన్నారు,ఆదివారం మండలంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 15 (మనం న్యూస్)** ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో తో పాటు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అరె గూడెం గ్రామానికి చెందిన సిపిఎం, బీఎస్పీ ,కాంగ్రెస్ పార్టీలనుండి బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరుతున్నారని డిసిసిబి ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం గొంగిడి నిలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించి అనంతరం ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని మూడవసారి గెలిపించుకునేందుకు ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు సిపిఎం నాయకులు రాజు కొల్లూరు నాగరాజు బిఎస్పి నాయకులు కొల్లూరు ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరు రామ నరసయ్య తో పాటు 100 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊరించి ఉస్సూరు అనిపించిన బిఆర్ఎస్ మేనీ పెస్టో

**ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు ఎండి రఫీ**



**చండూరు- అక్టోబర్ 15 (మనం న్యూస్)**అధికార పార్టీ ప్రకటించిన మేని పెస్టో చూస్తే ప్రతి పక్షాల మైండ్లు బ్లాక్ కాలే,,, హరీష్ రావు గారి గత కొన్ని రోజుల నుండి తమ నాయకుడు కృషి చేస్తుండు అని ప్రజలకు ఎన్నో ఆశలు లేపే ప్రయత్నం చేశారు..తీరా ప్రకటన వచ్చాక నాయకుల మైండ్లే బ్లాక్ అవ్వుంది, ప్రజలను ఎలా ఒప్పించాలి అని ఆలోచనలో పడ్డారు.కొత్త పథకాలు లేనప్పుడు ఇప్పుడే ఎందుకు అమలు చేయడంలేదని ప్రజలు అడుగుతున్నారు...ఎన్నికల రాగానే మసి పూసి మారేడు కాయ చేస్తున్నారని మునుగోడు నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు ఎండీ.రఫీ ఎద్దేవ చేశారు.కే సి ఆర్ ప్రకటన తరువాత కాంగ్రెస్ గెలుపు ఖాయమని ప్రజల్లో వ్యక్తం అవ్వుంది అన్నారు.ఈ కార్యక్రమం లో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గండూరి.నర్సింహా ముదిరాజ్ గారు,,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి శ్రీనివాస్ నేత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం': ఎంపీటీసీ సభ్యులు దొంతం వెంకట నరసింహారెడ్డి



**చింతపల్లి అక్టోబర్ 15(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీటీసీ సభ్యులు దొంతం వెంకట నరసింహారెడ్డి పేర్కొన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం కిష్టరాయి న్ పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆదివారం ఆయన నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ఏర్పుల హరికృష్ణ, శేఖర్, గోగుల వెంకటయ్య, మాస్న సందీప్, లాలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దేవి శరనవరాత్రులు పూజలు ప్రారంభం



**మేళ్లచెరువు మండలం అక్టోబర్ 15 ( మనం న్యూస్ ):**-దక్షిణ కాశీగా విరాజల్లుతున్న శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో దేవి శర నవరాత్రులు సందర్భంగా స్వామివారికి మహర్న రుద్రాభిషేకము ఇష్ట కామేశ్వరీ అమ్మవారికి పంచామృత అభిషేకము, గణపతి పూజ, పుణ్యా వచనం, జరిగిన తర్వాత భక్తులకు తీర్థప్రసాద్ అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రెన్యువేషన్ కమిటీ ఛైర్మన్ బర్రా వెంకట్ రెడ్డి కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ అర్చకులు కొంకపాక శివ విష్ణువర్ధన శర్మ , ధనంజయ శర్మ దేవాలయ సిబ్బంది నరసింహారెడ్డి, రికార్డ్ అసిస్టెంట్ భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్స్ అందజేత



**మనం మోత్కూర్:** మోత్కూర్ మండలం పాటి మట్ల గ్రామంలో ఆదివారం శ్రీ రాజమాత ఫౌండేషన్, శ్రీ రాజమాత ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫౌండర్ ఉదయరెడ్డి 50 మంది విద్యార్థిని విద్యార్థులకు నూతన ప్లేట్స్ లను అందజేశారు కార్యక్రమంలో చందు రెడ్డి, దీపిక శ్రీజ గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



కలాం చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 15 మనం న్యూస్:** భారత 11వ రాష్ట్రపతి, భారత మిస్సెల్ మ్యాన్ పిజె అబ్దుల్ కలామ్ 92వ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని బాల్ భవన్‌లో సూపరిండెంట్ బండి రాధకృష్ణ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...... చేపలు పట్టె ముస్లిం కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే పేపర్‌ను వేస్తు ఎంతో కష్టపడి శాస్త్రవేత్తగా ఎన్నో వడిదుడుకులను ఎదుర్కొని ప్రపంచం గర్వించదగిన శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా ఉన్నత పదవులను చేపట్టిన గొప్ప వ్యక్తి కలామ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని అన్నారు. జీవితంలో వచ్చే సమస్యలను, ఇబ్బందులకు ఎదురొడ్డి నిలబడి తాము అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం కలామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాల్ భవన్ అభివృద్ధి కమిటీ సభ్యులు హమీద్ ఖాన్, సిబ్బంది బుర్రి వెంకటేశ్వర్లు, దాసరి సత్యం, నాగేశ్వర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌పిఎస్ చైర్మన్ దిష్టి బొమ్మ దగ్దం



దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

**నడిగుడెం అక్టోబర్ 15 మనం న్యూస్:** మండల కేంద్రంలో డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో టిసిఎస్‌పిఎస్ బోర్డు చైర్మన్ జనార్ధన్‌రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం ఆ సంఘం సభ్యులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ మాట్లాడుతూ.... గ్రూప్ 2 పరీక్షలు, డీఎస్సీలు రద్దు కావడంతో అభ్యర్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని, ఇటివల ప్రవళిక అనే యువతి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిందని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యనేనని విమర్శించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయోజకులవుతారని వారు ఒక పూట పస్తులుండి పిల్లల అభ్యున్నతి కష్టపడుతుంటే, వారి కష్టాలను అభాసుపాలు చేసేందుకని టిఎస్‌పిఎస్సీలు వారి జీవితాలతో చెలగాటం అడుతుందన్నారు. వెంటనే బోర్డు చైర్మన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీని ఓడించి ప్రజలు తగిన గుణపాఠ చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు జమ్మి ఎల్లయ్య, భద్రయ్య, అంజి, రాంబాబు, చైతన్య, శ్రీకాంత్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యానిఫెస్టో విడుదలతో బిఆర్‌ఎస్ నేతల సంబురాలు



**తిరుమలగిరి అక్టోబర్ 15 మనం న్యూస్:** ముఖ్యమంత్రి బిఆర్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసిఆర్ ఆ పార్టీ ఎన్నికల మానిఫెస్టోను ఆదివారం విడుదల చేసిన సందర్భంగా పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో భారాసా పార్టీ ఆధ్వర్యంలో బాణా సంచాలు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంకినేపల్లి రఘునందన్‌రెడ్డి, నాయకులు కొమ్మినేని సతీష్, కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, సందీప్, షకీల్, రవీందర్, బాబు, నాని, త్రిషుల్, మధు, రవీందర్, సుమన్, ఖాసీం, సోమన్న,విజ్ఞేష్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# 9 ఏండ్ల బిఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి శున్యం



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి

**తుంగతుర్తి అక్టోబర్ 15 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో 9 ఏండ్ల బిఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి శున్యమని కేంద్ర ఐటి శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాలులో నియోజకవర్గ స్థాయి బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు పెరిగిపోయాయని, ఏ ఒక్క వర్గంకూడా సంతోషంగా లేదని, తెలంగాణలో కుటుంబ పాలన నడుస్తుందని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎక్కడా ఫ్యాక్టరీలు లేవని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం అప్పుల్లో కూరుకుపోయిందని, కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపెందుకుబూతు స్థాయిలో పార్టీని బలోపేతం చేసి నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయాలని దిశనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో భాజాపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు, నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, అసెంబ్లీ కన్వీనర్ రవి, సాయిబాబా, పూలమ్మ, మహిందర్, శంకర్, సాగర్, రమేష్, చిరంజీవి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పేట అభివృద్ధి: సంకినేని



పార్టీ కండువ కప్పి ఆహ్వానిస్తున్న దశ్యం

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 15 మనం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సూర్యాపేట అభివృద్ధి పనులు, గ్రామాలలో స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు వంటి నిర్మాణాలు ఆ నిధులతోనే జరుగుతున్నాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని 6వ వార్డు వస్రాం తండాలో వివిధ పార్టీలకు చెందిన 100 మంది కార్యకర్తలు బిజెపిలోకి చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... స్వచ్ఛ భారత్ పథకం కింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు రూ. 12వేలను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మద్యానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తు విద్యకు చివరి ప్రాధాన్యత అన్నట్లు వైఖరి ఉందని, నోటిఫికేషన్ల పేరుతో కేసిఆర్ యువతను మోసం చేస్తున్నారని, అభ్యర్థులు అధైర్యపడవద్దని, రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయమని మీ లక్ష్యాలు తప్పకుండా నేరవేరుస్తానని హామి ఇచ్చారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రాష్ట్రానికి లక్షల ఇళ్లను మంజురు చేయడానికి ప్రధాని మోడీ సిద్ధంగా ఉన్న ముఖ్యమంత్రి కేసిఆర్‌పేదలకు ఇండ్లను ఇచ్చేందుకు తీరికలేదన్నారు. తొమ్మిదేళ్లలో కేసిఆర్ పాలనలో రైతుల ఆత్మహ త్యలు, అత్యాచారాలు, హత్యల్లో మొదటి స్థానానికి వచ్చిందని విమర్శించారు. అనంతరం బిజెపి కండువను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌తోనే సుస్థిర అభివృద్ధి



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

**ఆత్మకూర్ ఎస్ అక్టోబర్ 15 మనం న్యూస్:** భారాసా పార్టీతోనే తెలంగాణలో సుస్థిర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుడి నర్సింహరావు అన్నారు. సిఎం కేసిఆర్ విడుదల చేసిన ఆ పార్టీ మానిఫెస్టో అందరికి ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో మంత్రులు కేటిఆర్, జగదీష్‌రెడ్డి, కేసిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మ్యానిఫెస్టో సబ్బండ వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉందని రైతులతోపాటు పేద వర్గాలకు రూ. 5 లక్షల బీమా సౌకర్యం, అర్హులైన మహిళలకు రూ. 3000, కేసిఆర్ బీమా పథకం, అందరికి సన్న బియ్యం, రైతుబంధు సాయంపెంపు, రూ. 400 లకు గ్యాస్ సిలిండర్ పథకం, పేదలకు ఇండ్ల స్థలాలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడం బిఆర్‌ఎస్ పార్టీ పేదల పక్షపాతిగా ఈ మ్యానిఫెస్టోనే నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మర్ల చంద్రరెడ్డి, కృష్ణరెడ్డి, యాదగిరి, సర్పంచ్ దావిద్, ఎంపిటిసిలు ముత్తయ్య, వెంకట్‌రెడ్డి, మధుసుధన్‌రెడ్డి, క్రాంతి నాయక్, సుందర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ మేనిఫెస్టో పట్ల బీఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

**తుంగతుర్తి, అక్టోబర్15(మనం న్యూస్):** తుంగతుర్తి మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డుపై బీఆర్‌ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తు ఆదివారం బాణసంచాలు కాల్చి, సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందన్నారు. రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలుగు సర్వతో ముఖాభివృద్ధిగా సీఎం కేసీఆర్ ప్రజారంక పాలన సాగిస్తున్నారని మూడోసారి సీఎం కేసీఆర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిశోర్ గెలవడం ఖాయం అన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్‌ఎస్ పారీట నాయకులు గుండగాని రాములుగౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, పులుసు వెంకటానారాయణ, పుసపెల్లి శ్రీనివాస్, గోపగాని వెంకన్న, గాజుల యాదగిరి, తడకమల్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, మధుసూధన్, బొజ్జ గిరి నాయకులు పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెంలో........ బీఆర్‌ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ఆదివారం జాజిరెడ్డిగూడెం మండల బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణసంచాలు కాల్చి, సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బొడ్డు రామలింగయ్య, గ్రంధాలయ మండల అధ్యక్షుడు పందిరి యుగేందర్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, దేవాలయ ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, కడారి నరేష్‌యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జాజిరెడ్డిగూడెంలో..........

# ఆటనై వస్తా పాటానైన వస్తా పల్లె పల్లెకు ప్రజా గద్దరై వస్తా పాట ఆవిష్కరణ



పాటను ఆవిష్కరిస్తున్న నాయకులు

**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్15(మనం న్యూస్):** తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు వేముల గోపినాథ్, ప్రజాయుద్ధ నౌక గద్దర్‌పై రాసిన ఆటనై వస్తా, పాటనై వస్తా పాటను ఉస్మానియా యూనివర్సిటి ఆర్ట్స్ కళాశాల ముందు తెలుగు శాఖ విభాగం అధ్యక్షులు ప్రొపెసర్ చింతకింది కాశీం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రొ. కాశీం మాట్లాడుతూ పల్లె పల్లెకు ప్రజా యుద్ధమై గద్దర్ వచ్చాడని తెలుగు సాహిత్యాన్ని దివంతాలకు వ్యాపింపజేసి పాటను హిమాలయ శికరమంత ఎత్తుకు ఎలుగెత్తి పాడాడని తెలిపారు. ఆనంతరం గద్దరు చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు కోట శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు సోమశేఖర్, టీపీసీసీ మెనిఫోస్ట్ కమిటీ సభ్యులు డాక్టర్ లింగంయాదవ్, న్యాయవాదులు లక్ష్మీదేవి, ఆంజనేయులు, నారాయణ, శ్రీమాన్, సందీప్, రాజేంద్రప్రసాద్, గోపి, చందు, బాస్కర్, శ్రీనివాస్, సోమయ్య, శ్రీనివాస్, వెంకటేష్, వినోద్, మహేష్, సూర్యుడు, ఫీటర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రీ కనకదుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు

**శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 13వ నవరాత్రి ఉత్సవాలు**

**మాల ధారణతో భక్తులు ప్రత్యేక పూజలు**



**చిట్యాల, అక్టోబర్ 15(మనం న్యూస్ ):** నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీ పదో వార్డులో శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 13 వ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ సభ్యులు కనకదుర్గ అమ్మవారి మాల ధారణతో ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ వరకు దసరా మహొూత్సవాలు జరగనున్నాయి. తొమ్మిది రోజుల పాటు పది అలంకారాలలో కనకదుర్గమ్మ దర్శనమివ్వనున్నారు. తొలిరోజు ఆదివారం శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. 16న సోమవారం శ్రీ గాయత్రీ దేవి,17న మంగళవారం అన్నపూర్ణా దేవి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 18న బుధవారం శ్రీ మహాలక్ష్మి దేవి రోజున కుంకుమ అర్చన కార్యక్రమం జరగనుంది. 19న గురువారం శ్రీ మహాచండీ దేవి, 20న శుక్రవారం మూలానక్షత్రం రోజున సరస్వతీ దేవి రోజున విద్యార్థులకు నోట్ బుక్కుల పంపిణీ కార్యక్రమం అక్టోబర్ 21న శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి, 22న ఆదివారం శ్రీ దుర్గాదేవి, 23 న సోమవారం విజయదశమి రోజున రెండు అలంకారాలలో అమ్మవారు దర్శనమివ్వను న్నారు. ఉదయం శ్రీ మహిషాసురమర్ధనీ దేవిగా, మధ్యాహ్నం శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారాలలో దుర్గమ్మ దర్శనమివ్వను న్నారు. అక్టోబర్ 24న మంగళవారం ఉదయం 11 గంటలకు కనకదుర్గ అమ్మవారికి నవరాత్రుల్లో ధరించినటువంటి చీరల వేలంపాట నిర్వహించడం జరుగుతుంది. అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు అంగరంగ వైభవంగా అమ్మవారి శోభయాత్ర నిర్వహించి అనంతరం విజయవాడ కృష్ణా నదిలో అమ్మవారి నిమజ్జనం కార్యక్రమం జరుగుతుంది శోభయాత్ర అనంతరం విజయవాడకు వెళ్లే భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం కలదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కంబంపాటి సతీష్,బెల్లం నవీన్, తీగల శివ, గందూరి రామకృష్ణ, బోయ సురేష్, సిలువేరు రిశ్వంత్, లింగస్వామి, బత్తుల రమేష్, తీగల శ్రీకాంత్, దామానూరి రాజు, మణికంఠ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురు దొంగల అరెస్టు..!

## వివరాలను వెల్లడించిన డీఎస్పీ వెంకటగిరి..!



**మిర్యాలగూడ అక్టోబర్ 15 (మనం న్యూస్) :** ఇంటి తాళం పగలగొట్టి, ఇంట్లో ఉన్న వస్తువులను చోరీ చేసిన ఐదుగురుతో కూడిన దొంగల ముఠా సభ్యులను ఆదివారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు. డీఎస్పీ వెంకటగిరి రూరల్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వివరాలను వెల్లడించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతీపురం ప్రకాష్ రెసిడెన్షియల్ స్కూల్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న అమర వెంకట రావు ఇదే గ్రామంలోనే నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఇంటికి తాళం వేసి ఫ్యామిలీతో సహా అమెరికా వెళ్లారు. ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు వెంకటరావు ఇంట్లోకి ప్రవేశించి ఫ్రిడ్జ్ లు, కంప్యూటర్, సెల్ ఫోన్లు, వాషింగ్ మిషన్, సిలిండర్లు, పట్టు చీరలు, ఓవెన్, చేతి గడియారాలు, వెండి కుందనాలు, గీజర్ లు అపహరించినట్లు రూరల్ పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ తరుణంలో ఆలగడప టోల్ గేట్ వద్ద చేపట్టిన తనిఖీలల్లో బైక్, గూడ్స్ వెహికిల్స్ తో వెళుతున్న వారిని పట్టుకోగా చోరీల విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. అరెస్టయిన వారిలో ప్రస్తుతం నేరెడుచర్లలో ఉంటున్న మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంకు చెందిన నర్సింగ్ గంగాధర్, హైదరాబాద్ బీరంగూడ లో నివాసం ఉంటున్న కుక్కడం వాసి కుంచం ప్రశాంత్, మిర్యాలగూడ పట్టణంలోని ముత్తిరెడ్డికుంటలో నివాసం ఉంటున్న అవంతీపురం వాసి పట్టేటి హేమంత్ కుమార్, ఆలగడకు చెందిన పాతకోటి బుచ్చిబాబు ఉన్నట్లు చెప్పారు. వీరంతా మిత్రులని చెడు వ్యసనాలకు బానిసలై చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. వారి నుంచి వస్తువులను స్వాధీనం చేసుకొని రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ రూరల్ సర్కిల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐ దోరేపల్లి నర్సింహులు, స్టాఫ్ ఉన్నారు.

# మోత్కూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ చౌహన్



**మనం మోత్కూర్:** మోత్కూర్ పోలీస్ స్టేషన్ ను ఆదివారం రాచకొండ సీపీ డీఎస్. చౌహాన్. యాదాద్రి జిల్లా యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్రతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాచకొండ సీపీ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ ఐలతో నెలరోజుల క్రితమే సమావేశం నిర్వహించామని, ఎన్నికలు సజావుగా జరిగేలా సిబ్బందికి సూచనలు, సలహాలు చేశామన్నారు. అందులో భాగంగానే అన్ని పోలీస్ స్టేషన్లను సందర్శించి ఎన్నికలవేళ సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ సెంటర్లను గుర్తించి ప్రత్యేక భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 25 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని, గత నెల రోజుల నుండి ఇప్పటివరకు రూ.7 కోట్ల రూపాయలు సీజ్ చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు ప్రతిష్టమైన భద్రతను కలిపిస్తున్నామని అన్నారు. యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, చౌటుప్పల్ ఏసీపీ వి.మొగులయ్య, రామన్నపేట సీఐ మోతీరాం , మోత్కూర్ , ఆత్మకూరు(ఎం) ఎస్ఐలు ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నాగరాజు ఆయన వెంట ఉన్నారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



పార్టీ జెండా కప్పుతున్న నాయకులు

**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్15(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచార్యులు అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సురారపు గోపాల్, సురారపు పెద్దవెంకటయ్య, పెద్దలాలు, అమృత, లింగమ్మ, జ్యోతి, పెద్ద మల్లయ్య, పార్వతమ్మ, మాదవి, వెంకటాద్రి, విజయ్‌తో పాటు మరి కొంత మంది పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, మందడి పుర్ణచంద్రారెడ్డి, బాష్పాలు శ్రీనివాస్, కుంటర్ల శ్రీనివాస్,సూరారపు సైదులు, గోపాల్, శ్రీను, సతీష్, ఉపేందర్, భవ్వరి ఉపేందర్, సుధాకర్‌రెడ్డి, బౌరోజు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.


# రాష్ట్రస్థాయి వాలీబాల్ టీంకు సెలెక్ట్‌యిన తిమ్మాపురం విద్యార్థినిలు



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 15(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు దోమల రేష్మ, వేములకొండ సుప్రియలు రాష్ట్రస్థాయి వాలీబాల్ టీంకు సెలెక్ట్‌య్యారు. శనివారం జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా పోటీలలో ఇరువురు రాష్ట్రస్థాయి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లోడంగి సైదులు తెలిపారు. త్వరలో రాష్ట్రస్థాయిలో జరగనున్న వాలీబాల్ పోటీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా తరపున ఆడనున్నారు. రాష్ట్రస్థాయిలో ఆడనున్న వీరిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# హ్యాట్రిక్ విజయం అందించాలి..!

## మున్సిపల్ ఛైర్మన్ తిరునగర్ భార్గవ్..!



**మిర్యాలగూడ అక్టోబర్ 15 (మనం న్యూస్) :** ప్రజల సంక్షేమం లక్ష్యంగా పాలన చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు కు హ్యాట్రిక్ విజయం అందించాలని మున్సిపల్ ఛైర్మన్ తిరునగర్ భార్గవ్ అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదలను హర్షిస్తూ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు పిలుపు మేరకు తిరునగర్ భార్గవ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని వర్గాలకు మేలు జరిగే విధంగా పాలన చేస్తున్న సీఎం కేసీఆర్ ను ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ కుర్ర విష్ణు, నల్లమోతు చైతన్య, మార్కెట్ కమిటీ డైటరెక్టర్ పత్తిపాటి నవాబ్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు బాసాని గిరి, బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎమ్ డి షోయబ్ తదితరులున్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా







- ప్రజా సేవకుడిగా పనిచేస్థా- టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య
- యాదగిరిగుట్టలో పెద్ద ఎత్తున సంబరాలు

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 15 (మనం న్యూస్)** అలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యని అధిష్టానం ప్రకటించడం తో యాదగిరిగుట్ట లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దఎతున్న సంబురాలు నిర్వహించారు. ఉదయం బీర్ల ఐలయ్య స్వంత గ్రామమైన సైదాపూర్ గ్రామంలో గ్రామ ప్రజల ఆశీర్వాదం తీసుకున్నారు. పారుపల్లి తూర్పుగుడెం అలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీశ్రేణుల ను కలిశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బీర్ల ఐలయ్య ను శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. యాదగిరిగుట్ట కు చేరుకున్న బీర్ల ఐలయ్య కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి బాణసంచా కాల్చి, శుభాకాంక్షలు తెలిపారు అనంతరం యాదగిరిగుట్ట పార్టీ కార్యాలయంలో సుమారు 700మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీ లోకి చేరిన గ్రామాల్లో తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్, ధర్మారం వెంకటాపురం బొమ్మల రామారం మండలం, సోలిపేట, ప్యారారం, గుండాల మండలం మరిపడిగే, మోటకొండూరు మండలం నాంచారి పేట, గ్రామాల నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పిన పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నన్ను అభ్యర్థిగా ప్రకటించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తనకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అసెంబ్లీ టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు నియోజకవర్గ అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజా నాయకుడిగా కార్యకర్తగా ప్రజల్లో ఒకడిగా పని చేస్తానని ప్రజల కష్టసుఖాలు తనకు తెలుసునని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ప్రజల వెంటే నిరంతరం అంటూ వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్యాల మండలం నుండి బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

### కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన పలువురు కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు



**చిట్యాల, అక్టోబర్ 15(మనం న్యూస్ ):** ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక. పార్టీలో చేరిన వారిలో చిట్యాల మున్సిపాలిటి 11వ వార్డు కౌన్సిలర్ గోధుమగడ్డ పద్మా జలంధర్ రెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ జమాండ్ల జయమ్మ శ్రీనివాస్, చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందాటి రమేష్ రెడ్డి. వారితో పాటు సీనియర్ నాయకులు కందాటి సత్తిరెడ్డి, పట్టణ ఉపాధ్యకులు చెరుకు సాయిరాం, గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు పబ్బు జగదీష్ గౌడ్, మండల నాయకులు రావుల మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లేష్, ఉరుమడ్ల గ్రామశాఖ అధ్యక్షులు జంపాల నరేష్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు చెరుకు బాలకృష్ణ, సీనియర్ నాయకు లు రావుల రాంరెడ్డి, జమాండ్ల లింగారెడ్డి, రావుల సత్యనారాయణ, సామ విజయ భాస్కర్ రెడ్డి, జమాండ్ల చంద్రశేఖర్, జమాండ్ల వెంకట్ రెడ్డి, రావుల జాన్ రెడ్డి తదితులున్నారు..

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న కంచర్ల రామకృష్ణారెడ్డి



**మనం మోత్కూర్ :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరము, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు, ఆదివారం మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన ఎలుగు సోమయ్యకు 60,000, రూపాయలు బరిగల కోటేష్ కు 44,000, రూపాయలు, కంబాల చలమందకు 60,000 రూపాయలు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో. సర్పంచ్ ఎలుగు శోభ సోమయ్య, కోఆప్షన్ ఎంపీటీసీ సాజిద్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎలుగు యాదయ్య, వార్డు మెంబర్లు గనగాని యాదగిరి, ఎలుగు గంగమల్లు, మామిడి వెంకటేష్, ఎలుగు ఐలయ్య, సీనియర్ నాయకులు దేవసరి రాములు, కుక్కల ఆంజనేయులు, అష్రఫ్ జానీ, ముక్కెర్ల ప్రవీణ్, ఎలుగు మచ్చగిరి, ముక్కెర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలి



**హుజూర్‌నగర్, అక్టోబర్15, మనంన్యూస్:** జాతీయ మహిళ సమాఖ్య పిలుపుమేరకు పట్టణంలో జిల్లా సమితి మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో పాలస్తీనా పై ఇజ్రాయిల్‌లో జరుగుతున్న యుద్ధాన్ని మారణ హోమాన్ని వెంటనే ఆపాలని మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ప్ల కార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, పట్టణ అధ్యక్షురాలు దేవరం సుజాత, చిన్నగాని లక్ష్మి, మౌనిక, పుల్లమ్మ, వీరలక్ష్మి, త్రివేణి, శ్రీలత, మంగమ్మ, లక్ష్మి, అచ్చమ్మ, లక్ష్మమ్మ, జాహ్నవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పై హర్షం వ్యక్తం చేసిన నాయకులు



**మునుగోడు అక్టోబర్ 15(మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం రోజున బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెన్షన్లు రైతుబంధు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, రైతులకు ఎరువులు, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం, బీమా సౌకర్యం, పెంచుతూ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. ఎంపీపీ కర్ణాటి స్వామి యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి, ఎంపీటీసి ఈదా నిర్మల శరత్ బాబు, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, రవిరాల కుమారస్వామి, ఎడవెల్లి సురేష్, పాలకూరి అశోక్, వనం సురేష్, దుబ్బ రాజశేఖర్, జక్కల లింగస్వామి, కృష్ణయ్య, దుబ్బ రవి, పెరమాళ్ళ ప్రణయ్, పందుల స్వామి, కురుమార్తి దిలీప్, ఇరిగి విజయ్, పులకరం కుమార్, పందుల పాపయ్య, దొమ్మాటి శీను, వార్డ్ మెంబర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

### ఎంగిలిపువ్వు బతుకమ్మ అలంకరణ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్



27

**మనం మోత్కూర్:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు భవిష్యత్ తరాలు వారు అనుసరించేందుకు వాటిని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోత్కూరు పురపాలక చైర్పర్సన్ తీపి రెడ్డి సావిత్రి మేఘూరెడ్డి అన్నారు. మోత్కూరు ప్రజాభారతి సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగిలిపువ్వు బతుకమ్మ అలంకరణ పోటీలలో విజేతలైన వారికి ఆదివారం స్థానిక గ్రంథాలయంలో బహుమతులను అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సావిత్రి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో బతుకమ్మ మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా మన పండుగల ప్రాశస్త్యాన్ని నిలపడంలో భావితరాలకు వీటిని అందించడంలో స్థానిక ప్రజాభారతి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పురపాలక ఉపాధ్యక్షుడు బొల్లేపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న ,బొడ్డుపల్లి కళ్యాణ చక్రవర్తి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యురాలు దెబ్బేటి శైలజ, కో ఆప్షన్ సభ్యురాలు పి ఆనందమ్మ, ఇందిరా ప్రేమ జ్యోతి, మర్రి అనిల్ కుమార్ ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీ మెఘ రెడ్డి, ప్రజాభారతి అధ్యక్ష కార్యదర్శులు డి.అరవిందరా, గుమ్మడేల్లి వెంకన్న, మాజీ కార్యదర్శి మర్రి జయశ్రీ ,గౌరవ అధ్యక్షులు ఎస్ఎన్ చారి, బయని రాజు, బయ్యని వెంకటేశ్వర్లు, డబ్బేటి సోంబాబు ,చిలకమర్రి బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలత్రిపుర సుందరిదేవి అలంకరణలో అమ్మవారు



**హుజూర్‌నగర్, అక్టోబర్15, మనంన్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గ దేవాలంయలో ఆదివారం అమ్మవారిని రజతకవచాలంకృత శ్రీ బాలత్రిపుర సుందరి దేవిగా అలంకరించి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు పూజలు చేశారు. ప్రధాన అర్చకులు నరగిరినాథుని రంగబట్టాచార్యలు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు బాచిమంచి కొండయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు. సరస్వతి దేవాలయంలో... పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసి ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయంలో అమ్మవారిని బాలత్రిపుర సుందరి దేవిగా అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మీ దయనంద్, భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల భూ కుంభకోణంపై ఉద్యమ కార్యాచరణ

## నేడు కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు



**నల్గొండ-అక్టోబర్ 15( మనం న్యూస్ )** జర్నలిస్టుల ముసుగులో భూ కుంభకోణానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు భూమి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, గుండగోని జయశంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ భవన్ లో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ఉద్యమ కార్యాచరణను రూపొందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం నాయకులుగా వ్యవహరిస్తూ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను అందిస్తామని హామీ ఇచ్చి జర్నలిస్టుల అందరి పేరు చెప్పి కొంతమంది మాత్రమే జీవో నెంబర్ 59 ద్వారా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గత 30 ఏళ్లుగా నల్గొండలో జర్నలిస్టుగా పనిచేస్తున్న వారిని కాదని ఇటీవల వచ్చిన వారికి ప్లాట్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన భూ కుంభకోణం పై జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ఉద్యమ కార్యాచరణ రూపొందించి ఇళ్ల స్థలాలు సాధించేవరకు ఉద్యమాలు కొనసాగిస్తామని, అక్రమంగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి రిజిస్ట్రేషన్ రద్దు చేసేంతవరకు పోరాడుతామన్నారు. సోమవారం రెండవ దఫా జిల్లా కలెక్టర్ ను కలిసి ఈ భూధందాపై వివరాలు అందించనున్నామన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రాతికింది అంజయ్య గౌడ్, పులిమామిడి మహేందర్ రెడ్డి, నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, ఎన్నమల్ల రమేష్ బాబు, నకరబోయిన మల్లేష్ యాదవ్, కట్టా సుధాకర్, జానయ్య, సలీముద్దీన్, అల్లి మల్లికార్జున్ యాదవ్, ముచ్చర్ల విజయ్, శ్రీనివాస్, దండంపెల్లి రవికుమార్ గౌడ్, మధు, కృష్ణ, పిట్టల రామకృష్ణ, సత్యం, రాజశేఖర్, మధు, శేఖర్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌కే సాధ్యం

## సబండ వర్గాలను సంతృప్తినిచ్చే బీఆర్ఎస్ మేనిఫెస్టో



**యాదగిరిగుట్ట ,అక్టోబర్ 15 (మనం న్యూస్)** రాష్ట్రంలోని సబండవర్గాలకు సంతృప్తినిచ్చే మేనిఫెస్టోను టిఆర్ఎస్ మేనిఫెస్టోను కేసీఆర్ ప్రకటించడం హర్షనీయమని బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోను ఆదివారం ప్రకటించిన సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో బాణాసంచాలు కాల్చుతూ సంబురాలు చేసుకున్నారు. రాష్ట్రంలో ప్రజలంతా సంతోష పడే విధంగా సీఎం కేసీఆర్ మేనిఫేస్టోను విడుదల చేశారన్నారు. ఆసరా ఫించన్లు పెంపు, సబ్సీడీపై గ్యాస్ సిలిండర్, విద్యార్ధినిలకు ఉచిత బస్సు సౌకర్యం, జర్నలిస్టులకు రూ.400లకే సిలిండర్, రేషన్ కార్డులు ఉన్న వారికి సన్న బియ్యం, సౌభాగ్య లక్ష్మీ వంటి పథకాలను ప్రకటించడంతో ప్రజలంతా సంతోషపడుతున్నారని అన్నారు.. కల్యాణ లక్ష్మీ రూ.2లక్షలు ఇస్తానని చెప్పి మరో సారి యువతుల వివాహాలకు పెద్ద మామగా సీఎం కేసీఆర్ నిలిచారని తెలిపారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, నాయకులు ఎరుకల హేమేందర్ గౌడ్, సయ్యద్‌బాబా, గడ్డం చంద్రం, లకాన్, చిత్తర్ల బాలయ్య, కొన్యాల నర్సింహరెడ్డి, దావూద్, ఇస్మాయిల్, గోపగాని బాలకృష్ణ, బండ రామస్వామి, జంపాల రాజు, కాంటేకార్ పవన్‌కుమార్, నరహరి చారి, గ్యాదపాక క్రాంతి, బండి వాసు, ఎస్.కే.జమాల్, టి.బాలరాజు, మనోజ్, బిచ్చాలా ఎల్లస్వామి తదితరులున్నారు.

## శ్రీ ఆర్కే హాస్పిటల్ వారిచే 101వ ఉచిత మెగా వైద్య శిబిరం



భువనగిరి, అక్టోబర్ 15 (మనం న్యూస్): భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా నేడు 101వ ఉచిత వైద్య శిబిరాన్ని బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామం నందు ఆదివారం నిర్వహించారు. ఉచిత మెగా వైద్య శిబిరం నందు శ్రీ ఆర్కే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చావా రాజ్ కుమార్ మరియు క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ కళాధర్, యశోద హాస్పిటల్ మలక్ పేట మరియు డాక్టర్ అశ్లేష దంత వైద్య నిపుణురాలు మరియు గ్రామ పెద్దలు హాజరయ్యి రోగులకు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరం నందు రోగులకు బిపి, షుగర్, న్యూరోపతి, బిఎండి, పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు 100 మందికి పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలియజేశారు.

## వైయస్సార్టిపి అభ్యర్థిగా రమావత్ స్వామి నాయక్ దరఖాస్తు




**హాలియా అక్టోబర్ 15 (మనం న్యూస్):** వైయస్సార్టిపి అభ్యర్థిగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పార్టీ టికెట్ ఆశిస్తున్న రమావత్ స్వామి నాయక్ ఆదివారం హైదరాబాద్ లోటస్ ఫండ్‌లో వైఎస్సార్టిపి రాష్ట్ర కార్యాలయంలో టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు దరఖాస్తు పత్రాన్ని రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం రమేష్ గారికి వారు అందజేశారు. పార్టీ నా సేవలు గుర్తించి నాకు నాగార్జున సాగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇస్తే నాగార్జున సాగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తానని,బిసి మరియు గిరిజనుల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.

## ఆత్మకూర్ ఎం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ దేవేందర్ సింగ్ చౌహాన్



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 15 (మనం న్యూస్):** ఎన్నికలు సమీపిస్తున్న సమీపంలో రాచకొండ సిపి పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లో ఉన్న ఎస్ఐ లకు ఒక నెలరోజుల క్రితమే సమావేశం జరిపించి ఎన్నికలు సజావు గా జరగాలని సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అందులో భాగంగానే అన్ని పోలీస్ స్టేషన్లను సందర్శించి ఎన్నికలవేళ సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ సెంటర్లను గుర్తించి ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిపించేలా గతంలో ఏ విధంగా అయితే సూచనలు ఇచ్చామో దాన్ని పాటిస్తూ, డీఈవో, రెవెన్యూ ,పోలీసు యంత్రాంగం సమన్వయంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో 25 చెక్ పోస్ట్ లని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళుతూ గత నెల రోజుల నుండి ఇప్పటివరకు ఏడు కోట్ల రూపాయలు సీజ్ చేయడం జరిగింది అని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు ఎప్పటికప్పుడు ప్రతిష్టమైన భద్రతను కలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి డిసిపి రాజేష్ చంద్ర, చౌటుప్పల్ ఏ సి పి మొగిలయ్య, రామన్నపేట సిఐ మోతీరామ్, ఆత్మకూరు ఎస్సై నాగరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 15 (మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, కోరటికల్ గ్రామములోని బెల్ట్ షాపులపై ఆదివారం దాడి చేయగా దంతూరి మల్లేష్ ఇంట్లో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం అమ్ముతుండగా రూ. 18,286 విలువ గల 28 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని దంతూరి మల్లేష్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## సంబండ వర్గాలకు అనుకూలమైన మేనిపెస్టో



**హాలియా అక్టోబర్ 15 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ప్రవేశపెట్టిన మేనిపెస్టో విడుదల చేసిన సందర్భంగా హాలియా brs మండల పార్టీ ఆధ్వర్యంలో హాలియా పార్టీ కార్యాలయం దగ్గర బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు మాట్లాడుతు కెసిఆర్ ప్రవేశ పెట్టిన మేనిపెస్టో నిరుపేదలకు సామాన్యులకు మహిళలకు రైతులకు అభివృద్ధి చేసే విదంగా సంబండ వర్గాలకు అనుకూలమైన మేనిపెస్టో అన్ని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి యనమళ్ల సత్యం పట్టణ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు చేగొండి కృష్ణ యూత్ అధ్యక్షులు సైదాచారి రావెల చెన్నయ్య కోరేపాక మారయ్య మాతంగి కాశయ్య అన్వర్ రెడ్డిపల్లి జానకిరాములు రాయన బోయిన రామలింగ య్య యడవల్లి నాగరాజు లింగానగేష్ గార్లపాటి యల్లయ్య అఖిల్ లక్ష్మణు నరేష్ మస్తాన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పది వేలు ఆర్థిక సహాయం అందజేసిన ఎంపిటిసి దాసరి వీరా అర్జున్ రెడ్డి



**నకిరేకల్, అక్టోబర్ 15,(మనం న్యూస్):** గోరెంకలపల్లి గ్రామానికి చెందిన వలిశెట్టి జానయ్య మరణించగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన ఎంపీటీసీ దాసరి వీరా అర్జున్ రెడ్డి.వారి వెంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాలు



**భువనగిరి, అక్టోబర్ 15 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని మీనా నగర్ కాలనీలో వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. యూత్ అధ్యక్షుడు సూదగాని రాజు ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ నవరాత్రి ఉత్సవాలలో అందంగా తీర్చి దిద్దిన మండపంలో దుర్గా పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా భక్తులు, మీనా నగర్ కాలనీ ప్రజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కైరంకొండ వెంకటేష్, రత్నపురం బలరాం, యూత్ సభ్యులు పచ్చిమట్ల రాజు, భూపతి శివదర్శన్, రితేష్ సాహూ, బండారు రఘు, రంగ రంజిత్, పొత్నక్ సన్నీ, కుసుమ సాయి తేజ, పట్నం ప్రణయ్, మాదాసు ఋత్విక్, సాయి చరణ్, సంతోష్, మంజునాథ్, హరీష్, సాయి కిరణ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు టైం స్కూల్ విద్యార్థిని ఎంపిక



**హాలియా అక్టోబర్ 15 (మనం న్యూస్):** స్థానిక టైం పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్నా గీత అండర్ -14 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావటం జరిగింది. ఈ నెలలో మహబూబ్‌నగర్‌లో జరగబోయే పోటీలలో ఉమ్మడి నల్లగొండ జట్టు నుండి గీత పాల్గొననున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటి రెడ్డి గారు మరియు డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి గారు తెలిపారు..%ాజు% లు చంద్రశేఖర్, పరమేష్, శ్రవణ్,విద్యార్థిని అభినందించారు

## మిర్యాలగూడ బరిలో కాంగ్రెస్ పార్టీ గిరిజనులకి అవకాశం ఇవ్వాలి

### -గిరిజన శక్తి నల్గొండ జిల్లా అధ్యక్షుడు కె.ప్రతాప్ నాయక్



**అడవిదేవులపల్లి , అక్టోబర్ 15,(మనం న్యూస్ ):**మిర్యాలగూడ నియోజకవర్గం జనరల్ స్థానం లో కాంగ్రెస్ పార్టీ గిరిజనులకి టిక్కెట్ కేటాయించాలని గిరిజన శక్తి నల్గొండ జిల్లా అధ్యక్షుడు కె.ప్రతాప్ నాయక్ అన్నారు.ఆదివారం నాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గత 30 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి కేతావత్ శంకర్ నాయక్ గ్రామ స్థాయి నుండి మండలం లో రెండు సార్లు ఎంపీపీ గా ఒక్క సారి జడ్పీటీసీ గా మరియు పట్టణ అధ్యక్షుడుగా, బ్లాక్ కాంగ్రెస్ గా,రెండోవ సారి నల్గొండ జిల్లా అధ్యక్షుడుగా ఒక్క చిన్న స్థాయి లీడర్ నుంచి పెద్ద స్థాయి నాయకులని కలుపుకొని పోయే వ్యక్తి మన గిరిజన బిడ్డ కేతావత్ శంకర్ నాయక్ అని అన్నారు .కావున ఈ సారి అతనికే టిక్కెట్ కేటాయించాలని గిరిజన శక్తీ నుంచి నల్గొండ జిల్లా అధ్యక్షుడు కేతావత్ ప్రతాప్ నాయక్ డిమాండ్ చేసినారు.

## ఉత్కంఠగా సాగిన అంబేద్కర్ యువజన సంఘ ఎన్నికలలో గెలుపొందిన పుట్టల అనిల్



**వేములపల్లి అక్టోబర్ 15 ( మనం న్యూస్)** మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన అంబేద్కర్ యువజన సంఘ ఎన్నికలో పుట్టల అనిల్ తన ప్రత్యర్థి బచ్చలకూరి కోటేష్ పై విజయం సాధించారు. సంఘలో మొత్తం 239 సభ్యులుగ ఉండగా అందులో 150 ఓట్లు పోల్ అయ్యాయి.ఈ సంఘ ఎన్నికలో పుట్టల అనిల్ కు 102 ఓట్లు రాగా బచ్చలకూరి కోటేష్ కు 48 ఓట్లు పోలయ్యాయి. కాగాకోటేష్ పై పుట్టల అనిల్ 54 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ సంఘ సభ్యులు నాపై నమ్మకంతో రెండవసారి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్క సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సంఘ అభివృద్ధికి తోడ్పడుతానని ఆయన అన్నారు.

## మేనిఫెస్టో విడుదల బిఆర్ఎస్ పార్టీ సంబరాలు



**అక్టోబర్ 15 మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి సంబరాలులి జరుపుకుంటున్న నాయకులు త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, బాబు సాయి పేట సర్పంచ్ శ్రావణ్, రామయ్య, మట్టయ్య, నాగేందరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథకాలు భారతదేశానికి ఆదర్శంగా నిలిచాయి

### పాత పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలకు రూపకల్పన... - బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి



**భువనగిరి, అక్టోబర్ 15(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథకాలు భారతదేశానికే ఆదర్శంగా నిలిచాయని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. భువనగిరి నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదివారం హైదరాబాదులోని ప్రగతి భవనంలో మూడోసారి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పార్టీ బీ ఫాం అందుకున్న ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి తొలిసారిగా భువనగిరి కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు చైర్మన్లు వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు మండల పట్టణ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి తో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ నేడు జనగాం లో భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొని భువనగిరి పట్టణానికి మూడు గంటలకు రానున్నారని నియోజకవర్గ ప్రజలు సీఎం కేసీఆర్ మహాసభకు వేలాది మంది తరలి వచ్చి స్వాగతం పలకనున్నారు. ఇప్పటికే సభ ఏర్పాటు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రుల మధ్యలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి మూడోసారి టికెట్ అందించడం నియోజకవర్గం లోని ప్రజలకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భువనగిరి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం గతంలో లేనివిధంగా అభివృద్ధి జరిగిందని మరొకసారి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి కి ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో సంక్షేమ అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని అన్ని వర్గాల ప్రజలకు చేరే విధంగా పథకాలను రూపకల్పన చేశారని ఇలాంటి పథకాలు కాంగ్రెస్ పాలిత బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడ లేవని తెలంగాణ రాష్ట్ర పథకాలు భారతదేశానికి ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. పాత పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను రూపకల్పన చేయడం సీఎం కేసీఆర్ దార్శనికత కు అద్దం పట్టిందని ఆయన అన్నారు. ఇలాంటి పథకాలు వస్తాయని రాష్ట్రంలో ఎవరు ఊహించలేదని 2016 ఆసరా పెన్షన్లను 3016 రూపాయలకు పెంచి ప్రతి ఏటా 500 రూపాయల చొప్పున ఐదేళ్లలో 5000 రూపాయలకు పెన్షన్ సౌకర్యం కల్పించారని, వికలాంగులకు 4016 నుండి 5016 రూపాయలకు పెంచారని తెలిపారు. రాష్ట్రంలో ఇస్తున్న పేద కుటుంబాలకు కిలో రూపాయి బియ్యాన్ని బదులుగా సన్న రకం బియ్యం పంపిణీకి రంగం సిద్ధం చేశారని పేదల ఆరోగ్యం సంక్షేమం దృష్టిలో పెట్టుకొని సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. రైతు బంధు 16 వేలకు గురువును 400కే ఎల్పిజి గ్యాస్ సిలిండర్ పంపిణీ భాగ్యలక్ష్మి పేరిట ప్రతి మహిళకు 3000 రూపాయల నగదు పారితోషికం ఇలాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించారని నేటి సభలో సీఎం కేసీఆర్ ద్వారా ఎన్నికల పథకాలను ప్రచారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. భువనగిరి నియోజకవర్గం లో అభివృద్ధికి చిరునామాగా నిలిచిన భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి కి ప్రజలు మరోకసారి ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ చైర్మన్ కొలుపుల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మండల పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మెదటి లిస్ట్‌లో నా పేరు ప్రకటించనందుకు అధిష్టానానికి ధన్యవాదాలు

### కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకున్న ప్రతి ఒక్కరిని కాపాడుకుంట - వేముల వీరేశం





**చిట్యాల, అక్టోబర్ 15(మనం న్యూస్ ):** చిట్యాల మండలం గుంద్రా%శీ%పల్లి గ్రామంలో లక్ష్మీదేవమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం గ్రామ మాజీ యంపిటిసి బండ గిరిజ అంజయ్య ని, సీనియర్ నాయకులు ఏసిరెడ్డి బుచ్చిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి రానున్న ఎన్నికల్లో తమ గెలుపుకై కృషి చేయాలని కోరి, అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయంని ప్రారంభించడం చేసి, బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన 300 మందికి కాంగ్రెస్ కాండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి నమస్కారాలు. కాంగ్రెస్ పార్టీ మెదటి లిస్ట్ లో నా పేరు ప్రకటించనందుకు అధిష్టానానికి ధన్యవాదాలు. మెదటి నుంచి కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకున్న ప్రతి ఒక్కరిని కాపాడుకుంట తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణాం తీర్చుకునే అవకాశం వచ్చింది. కావున అందరూ చేయి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మనవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటం వెంకటేశ్వర్లు, చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్,ఎంపీటీసీ దుబ్బ పద్మ కుమాస్వామి, మాజీ ఎంపీటీసీ లు బండ గిరిజ అంజయ్య ,బండ కిష్టయ్య, పంతంగీ రంగారావు, దోర్నాల రామచంద్రం, బండ లింగస్వామ్మి, అన్నెబోయిన రమేశ్ మరగొని అంజయ్య, బస్సు మదు, అంబాల ప్రవీణ్, గౌరయ్య , అంజిరెడ్డి, నమ్ముల కిరణ్, యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్, మాజీ దేవస్థాన చైర్మన్ గోపగోని నరసింహ మాజీ ప్రధాన కార్యదర్శి గోపగోని లింగస్వామి, బస్సు శ్రీనివాస్,చెరుకు స్వామి, రెడ్డపాక రాములు, మారగొని మారయ్య, బత్తుల సత్తయ్య, నమ్ముల కృష్ణయ్య, కాపర్తి రమేష్ , గోపగోని కృష్ణ, సైదులు, వెంకటేశం, శ్రీను,నరేష్, చందు, రామలింగయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

## – ఆటపాటలతో మహిళలు నృత్యాలు





**హుజూర్‌నగర్,అక్టోబర్15,మనంన్యూస్:** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని పలువార్డులో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అలరించాయి. మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సరదాగా గడిపారు. బతుకమ్మ ప్రాధాన్యతను తెలియజేస్తూ నిర్వహించిన ఉత్సవాలు అకట్టుకున్నాయి. పట్టణంలోని 5వ వార్డులో పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్ జయమ్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలు, 22వ వార్డులో అమరబోయిర ఊహ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అందమైన బతుకమ్మలను పేర్చిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అమరబోయిన సతీష్, యడ్ల విజయ్, తురక నర్సింహరావు, చంద్రగిరి రాము, మహిళలు చంద్రగిరి రేణుక, తురక శిరీషా, చిట్టి, రాజి, మామిడి లక్ష్మక్క, అమరబోయిన పార్వతి, సూవర్ణ, పంగ పద్మ, చట్టి, మామిడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకునే సమయం వచ్చింది



### -మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్, అక్టోబర్ 15,(మనం న్యూస్):** నకిరేకల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ...ఈ రోజు నుండి విస్తృతంగా కొత్త, పాత తేడా లేకుండా ప్రతి ఒక్కరము కాంగ్రెసు పార్టీ గెలుపు కోసం పోరాడాలని సూచించారు. ఎన్నికలను కేవలం 45 రోజులు సమయం ఉన్నది కాబట్టి ప్రతి యొక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రతి ఇంటి గడప గడపకు వెళ్లి కాంగ్రెసు పార్టీ యొక్క మేనిఫెస్టో గురించి,6 గ్యారెంటీ స్కీమ్ ల గురించి వివరించాలని సూచించారు. మెదటి నుండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటాను అని తెలిపారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ 12 స్థానాలు కైవసం చేసుకుంటుంది అని అన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టో అంతా ఉత్త మాటలే అని విమర్శించారు. కాంగ్రెస్ మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకునే సమయం వచ్చింది కావున కాంగ్రెస్ పార్టీ ఋణం తీర్చుకొని, ఇందిరాగాంధీ, సోనియాగాంధీ రాజ్యం రావడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం నకిరేకల్ మండలం ఓగోడ్ గ్రామ మాజీ యంపిటిసి, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మరియు సుమారు 200 మంది వారి అనుచరులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు,సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేముల వీరేశంను చిట్యాల కాంగ్రెస్ నాయకులు



**చిట్యాల, అక్టోబర్ 15(మనం న్యూస్ ):** నకరేకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించినందుకు చిట్యాల మున్సిపాలిటీ నాయకులు వీరేశం ను తన నివాసంలో కలిసి శాలువా తో సత్కరించి స్వీట్లు తినిపించడం జరిగింది. మొదటి లిస్టులోనే తమ ప్రియతమ నాయకుడు వేముల వీరేశం పేరు ను ప్రకటించటం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ ఎంపిటిసి ఎద్దుల పూరి కృష్ణ, దేశపాక రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోడ స్వామి, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగర్ బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద పట్టుబడ్డ డబ్బు



**నాగార్జునసాగర్ అక్టోబర్ 15 మనం న్యూస్** విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై సంపత్ గౌడ్ తెలిపిన సమాచారం ప్రకారం నాగార్జునసాగర్ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలో భాగంగా మాచర్ల కు చెందిన నర్సింహారావు అనే వ్యక్తి వద్ద నుండి 1,44,300రూపాయలు నగదు సీజ్ చేయడం జరిగినది.

## మాల మహానాడు గ్రామ శాఖ అధ్యక్షులుగా కోదాడ శివ, ఉపాధ్యక్షులుగా కోదాటి సాయికుమార్ నియామకం



**మాడుగుల పల్లి అక్టోబర్ 15 ( మనం ప్రతినిధి)** మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి ఆధ్వర్యంలో. మాల మహానాడు గ్రామ కమిటీ ఆదివారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులుగా కోదాటి సైదులు, ఉపాధ్యక్షులుగా కోదాటి సాయికుమార్, ప్రధాన కార్యదర్శి మద్దెల ప్రవీణ్, కోశాధి కారి లవ కుమార్, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జోసెఫ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి జక్క ఇందిరా, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పందిరి అశోక్, కోదాటి నరేందర్ పాల్గొన్నారు.

## హీరో నరేష్‌ను శాలువాతో సన్మానించిన దండు నరేష్



భువనగిరి, అక్టోబర్ 15 (మనం న్యూస్): భువనగిరి మీదుగా వరంగల్ వెళుతున్న మా అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, హీరో నరేష్ ను భువనగిరి పట్టణంలోని సింగన్న గూడెం బైపాస్ వద్ద కలిసి మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల, శాలువతో కృష్ణ -మహేష్ ప్రజాసేన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ పిట్టల బాలరాజు, కృష్ణ-మహేష్ ప్రజాసేన భువనగిరి డివిజన్ అధ్యక్షులు దండు నరేష్ లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు భూషపాక సంపత్, రమేష్, శ్యామ్, వల్లపు అశోక్ బాబు, మహేందర్, మల్లేష్, శ్రీనివాస్, నవీన్ సామల, రాజు కలవడం జరిగింది.

## అఖిలభారత యువజన సమైక్య మండల కమిటీ సమావేశం



మాట్లాడుతున్న సైదులు

**గరిడేపల్లి,అక్టోబర్15,మనంన్యూస్:** మండల కేంద్రంలో ఆదివారం అఖిలభారత సమైక్య మండల కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు పంగా సైదులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో విద్యావైద్యం ఉపాధి కల్పించడంలో రాష్ట్రంలో పెద్ద కుంభకోణం జరుగుతుందని, హైదారాబాద్‌లో చిక్కడపల్లిలో వరంగల్‌కు చెందిన విద్యార్థి ప్రవల్లిక ఆత్మహోత్య చేసుకోవడం చాలా బాదకరమన్నారు. ఆత్మహత్యకు కారణం ఈ ప్రభుత్వమే అని రాసిన పరీక్షలు రద్దయి చదివిన చదువులు హృదయాన్ని బాధాకరంతో యువతీయువకులు మదన పడుతున్నారన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులతో ఆటలాడుకుంటున్నాయన్నారు. ఈనెల 29,30న హైదరాబాద్‌లో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహసభలో యువతియువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి నిరుద్యోగుల తరుపున ఏవైఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలకు సిద్దమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బొడ్డిపల్లి నరేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మెండు లింగరాజు, మండల కమిటీసభ్యులు పృథ్వీ, రహీం, మధు, వేణు, అలీమ్, రమణ, గోపి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.